

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 17, అక్టోబర్ 2025 పేజీలు - 8


### వానకాలం ధాన్యం సేకరణ పై నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో

## కంట్రోల్ రూమ్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





***నల్గొండ జిల్లా బ్యూరో***

ధాన్యం సేకరణకు సంబంధించి కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 9281423653కు ఫిర్యాదులను తెలియజేయవచ్చు- జిల్లా కలెక్టర్. 2025- 26 వానాకాలం ధాన్యం సేకరణ సందర్భంగా తలెత్తే సమస్యల పరిష్కారానికి నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ప్రారంభించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు, సలహాలు, సూచనలను ఈ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 9281423653కు కాల్ చేసి తెలియజేయాలని లేదా రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా 18004250033కి తెలియజేయవచ్చని ఆమె వెల్లడించారు. జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోలు ఇది వరకే ప్రారంభమైందని కొనుగోలు కేంద్రాలలో ముమ్మరంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. అయితే ధాన్యం సేకరణకు సంబంధించిన సమస్యల పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు, అలాగే రైస్ మిల్లులలో అన్‌లోడింగ్ సమస్యలు, కొనుగోలు కేంద్రాలలోని సమస్యలు ఈ కంట్రోల్ రూమ్‌లోని పైన పేర్కొన్న ఫోన్ నంబర్లకు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెలియజేయవచ్చని చెప్పారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని, ఈ కంట్రోల్ రూమ్‌లో పౌరసరఫరాలు, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్, ట్రాన్స్‌పోర్ట్, రెవెన్యూ, పోలీస్, డిఆర్డిఓ తదితర శాఖలకు సంబంధించిన సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు విడతల్లో సిబ్బంది కంట్రోల్ రూమ్‌లో ఉండి ఫిర్యాదులను స్వీకరిస్తారని, వచ్చిన ఫిర్యాదులు అన్నింటిని రిజిస్టర్లో నమోదు చేయడం జరుగుతుందని, తక్షణమే ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు తెలియజేయడం ద్వారా సమస్యలను పరిష్కరించే ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్లు నారాయణ అమిత్, జే.శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు ఉన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల పథకం అమల్లో...

## రాష్ట్రస్థాయిలో నల్గొండ జిల్లాకు 2వ స్థానం

### - జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి. గౌతమ్



***నల్గొండ జిల్లా బ్యూరో***

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో రాష్ట్రస్థాయిలో 2వ స్థానంలో నల్గొండ జిల్లా ఉందని ఇందుకుగాను జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ పి.గౌతమ్ అభినందించారు. గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్‌కు ల్యాప్ టాప్, ప్రశంసా పత్రం బహుకరణ. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్, చెల్లింపులు, ఇండ్ల పురోగతిలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచిందన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో నల్గొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజకుమార్‌ను అభినందించడమే కాక, ల్యాప్ టాప్‌ను, ప్రశంసా

మిగతా 3లో

### 8 వేలు లంచం తీసుకుంటూ

## ఏసీబీకి పట్టుబడ్డ అగ్నిమాపక అధికారి






నలగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి ఏమిరెడ్డి సత్యనారాయణరెడ్డి గురువారం స్థానిక ఎన్జీ కాలేజ్ మైదానంలో దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాంబుల షాపు అనుమతి కోసం పది వేలు డిమాండ్ చేయడంతో, సదురు వ్యక్తి వద్ద నుంచి రు.8 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. దీపావళి సందర్భంగా క్రాకర్స్ షాపు ఏర్పాటుకు అనుమతి కోసం షాపు నిర్వాహకుడి వద్ద తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పి జగదీష్ చంద్రకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుపడ్డాడు. అనంతరం ఏసీబీ అధికారులు కార్యాలయంలో తనిఖీలు చేపట్టి, జిల్లా ఫైర్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డిని విచారిస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని ఏసీబీ డిఎస్పి తెలిపారు.

### కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ద్వారా...

## మెరుగైన విద్యను అందించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

***నల్గొండ జిల్లా బ్యూరో***

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ద్వారా ఇంకా మెరుగైన విద్యను అందించాల్సిన బాధ్యత కేజీబీవీల ప్రత్యేక అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కేజీబీవీలపై మండల ప్రత్యేక అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్సు, టాయిలెట్లు, సంపుల నిర్మాణం తదితర పనులకై ఇటీవల మండల ప్రత్యేక అధికారుల ద్వారా నిర్వహించిన సర్వే ప్రకారం పనులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరుగుతుందని కలెక్టర్ తెలి పారు . కేజీబీవీలలో అవసరమైన పనులు, మరమ్మతులు చేపట్టడం జరుగు తుందని, అయితే విద్య విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడకూ డదని, కెజిబివిల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే కేజీబీవీ అందిస్తున్న భోజనం నాణ్యతగా ఉండాలని అన్నారు. విద్య, వసతులు, భోజనం అంశాలను ఎస్ఓలు సవాల్‌గా తీసుకోవాలని, ఆదనపు తరగతి గదుల ప్రారంభం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, చిన్న చిన్న పనులు సంబంధిత శాఖల అధికారు లతో చర్చించి సమన్వయంతో పూర్తి చేసుకోవాలని, కెజిబివిలకు ఇచ్చే చిన్న మొత్తం బడ్జెట్ నుండి చిన్న పనులకు వినియోగించుకోవాలని ఆదేశించారు. ఎంఎస్ఓలు కేజీబీలలో గుర్తించిన అన్ని పనులకు మంజూ రు ఇవ్వాలని, అలాగే మంజూరైన పనులన్నిటి పురోగతినిలోకి తీసుకు రావాలని ఇంజనీరింగ్ అధికారులను



ఆదేశించారు. సివిల్ పనులకు సంబంధించి పురోగతిని ఎప్పటికప్పుడు మండల ప్రత్యేక అధికారులకు తెలియజేయాలని కెజిబివిఎస్ఓలను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు మండలాలు సందర్శించినప్పుడు ఎప్పటికప్పుడు పనులను తనిఖీ చేయాలని తెలిపారు. కాగా జిల్లాలో 27 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో సుమారు 1335 లక్షలతో కాంపౌండ్ వాల్సు, టాయి లెట్లు, సంపులు, అదన తరగతుల వంటి నిర్మాణాలను చేపట్టేందుకు గుర్తించడం జరిగింది. వీటన్నిటిపై తక్షణమే అంచనాలను రూపొందించి పంపించినట్లయితే ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరుగుతుంది. అదనపు కలెక్టర్లు నారాయణ్ అమిత్, జె.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, డిఈఓ బిక్షపతి, మండలాల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సమయపాలన పాటించని సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

## – తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మీకంగా తనిఖీ



మునగాల, మేజర్ న్యూస్ః మండల తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో సగానికి పైగా సిబ్బంది విధులకు గైర్హాజరు కావడంతో కలెక్టర్ విచారణ వ్యక్తం చేశారు. సమయపాలన పాటించని ఆరుగురు సత్యనారాయణ,సంపత్, సునీల్‌గవాస్కర్, దీప్తి,పురుషోత్తం, ప్రశాంత్ రెవిన్యూ సిబ్బంది)పై సస్పెన్షన్ వేటు వేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని తహసీల్ధార్‌ను సరితను ఆదేశించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రార ంభం



మునగాల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల తహసీల్ధార్ సరిత ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో ఎంపిడివో రమేష్ దీన్‌దయాల ఏపివో శైలజ, మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయపరమైన రిజర్వేషన్లు కల్పించాలి

మునగాల,మేజర్‌న్యూస్ః కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయపరమైన రిజర్వేషన్ ఇవ్వాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు భద్రంరాజు కృష్ణప్రసాద్ అన్నారు.న్యాయపరమైన చట్టసభల్లో విద్యా, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగాలలో జనాభా ధామాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని రాజ్యసభ సభ్యులు ఆర్,కృష్ణయ్య పిలుపు మేరకు ఈ నెల 18 న జరిగే బంద్‌కు బిజెపి పార్టీ మద్దతు ఇస్తున్నట్లు గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ మాట్లాడుతూ ఈ నెల 18 జరిగే బంద్‌ను అందరూ బీసీలు స్వచ్ఛంధంగా పాల్గొని విజయంవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఐతరాజు వీరు, బత్తుల రాంబాబు, వాడపలి నరేష్, మండవ శ్రీను, పాపచారి పాల్గొన్నారు.



# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



మునగాల,మేజర్‌న్యూస్ః ఈ నెల 24, 25 తేదీలలో జరుగు తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.రాధాకృష్ణ, ఐటియూ జిల్లా కమిటీ సభ్యులు స్వరాజ్యం అన్నారు.గురువారం మండల కేంద్రంలో వారు గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులతో కలసి రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో కార్మికులకు ఒరిగిందేమీ లేదని అన్నారు.గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్స్,హరితహారం, వైకుంతధామాలు, పల్లె ప్రకృతివనాల నిర్వహణ,ప్రభుత్వ కార్యక్రమాలలో పనులు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాగార్జున, గురవమ్మ, రేణుక, నాగలక్ష్మి, ఉదయమ్మ, భిక్షం, వెంకటేశ్వర్లు, తిరపయ్య, దుర్గయ్య, సీతారాములు, బాలకృష్ణ పాల్గొన్నారు.

# బీసీ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి



నార్కెట్‌పల్లి,మేజర్‌న్యూస్ః స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ఈ నెల 18న బీసీ ఐకాస నిర్వహించనున్న రాష్ట్ర బంద్‌కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని రాష్ట్ర బంద్‌లో పార్టీ శ్రేణులు, యువకులు, విద్యార్థులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చకుండా బిజెపిపై నేపము నెట్టేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు.

# ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



నార్కెట్‌పల్లి,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన విశ్రాంత ఆర్టీసీ డ్రైవర్ ఎం.డి బురాన్ గురువారం అకాల మృతి చెందాడు. మాజీ జడ్‌పిటిసి ద ా ది వె ు ట్ల సత్తయ్యయాదవ్ బురాన్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో షబ్బీర్, యాసిన్‌ఖాన్, మతిన్‌భాయ్, సలీం, మేడబోయిన రాంబాబు, మట్టిపెల్లి నాగరాజు, మాదాసు నరసింహా, మల్లిఖార్జున్, కొమరబోయిన రాజు, దూదిమెట్ల వెంకటేశ్వర్లు,పసునూరి చంద్రశేఖర్, తులసూరి నరసింహా పాల్గొన్నారు.

# టకార్మికులకు అండ సిఐటియూ జెండా

హుజూర్‌నగర్‌టౌన్,మేజర్‌న్యూస్ః కార్మికులకు అండగా సిఐటియూ జెండా అని సిఐటియూ అనుంబధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



యలక సోమయ్యగౌడ్ అన్నారు. గురువారం సిఐటియూ అనుబంధ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సంఘ సభ్యుడైన పట్టణానికి చెందిన దగ్గుపాటి సందీప్ ఆరోగ్య సమస్యల కారణంగా ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోవడంతో ఇంటినే విశ్రాంతి తీసుకుంటుండటంతో సోమయ్యగౌడ్ సందీప్‌ను పరామర్శించి నిత్యవసర సరుకులను అందచేశారు. కార్యక్రమంలో షేక్ నాగుల్‌మీరా, అమరబోయిన నాగేంద్రబాబు, యమాల శ్రీను, తురక నరేష్, భారతం రాజేష్, కొత్తపల్లి శ్రీను,శీలం సైదులు, దుండిగల నారాయణ, సారయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్య కార్యచరణ సమితి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ పూర్తిస్థాయి మద్దతు ప్రకటిస్తుందని ఆ పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకరావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవోనెం.9 హైకోర్టు కొట్టివేసిందన్నారు. రాష్ట్రబంద్‌లో అన్ని రాజకీయ,కుల సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సాంబయ్య, అంజయ్య, లచ్చయ్య,నాగేశ్వరరావు, శ్రీను, సంతోష్, మల్లమ్మ,వెంకటమ్మ పాల్గొన్నారు.

# సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పట్టణ పరిధిలోని రామాపురం నందు మహాత్మజ్యోతి రావుపూలే బాలుర పాఠశాల నందు సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగిని ప్రాణప్రాయ స్థితిలో ఉన్న వ్యక్తికి సిపిఆర్ చేయడం వలన ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా పిల్లల నుండి వృద్ధుల వరకు గుండెపోటు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. రోజువారి తినే ఆహారంలో మార్పులు, జింక్‌పుడ్, కొవ్వు పదార్థాలు అధికంగా తినడం వలన రక్తనాళాల్లోకి కొవ్వు పేరుకపోయి రక్తం సరఫరా కాక గుండెపోటుకు గురవుతున్నారన్నారు. సిపిఆర్ చేయడం వలన గుండె తిరిగి పనిచేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది సాయి,నర్సయ్య, నాగరాజు, శ్రీనివాస్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టు ను, ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడానికి ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోం.

## కోదాడలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి




కోదాడ, మేజర్‌న్యూస్ : గోదావరి నది ఒడ్డున ఉన్న రాష్ట్రాలన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నాయని, అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పోరాటం చేస్తూ అడ్డుకుంటుందని, బనకచర్ల ప్రాజెక్టుతో పాటు ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అడ్డుకుంటాం అని, బనకచర్ల ప్రాజెక్టుపై బి.ఆర్.ఎస్ నేతలు ప్రజల్లోఅపోహాలు సృష్టిస్తున్నారు అని, ప్రజలు వాటిని పట్టించుకోరని, చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పోరాటాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.బనకచర్ల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బనకచర్ల నిర్మాణాన్ని గట్టిగా ప్రతిఘటిస్తుంది అన్నారు.కేంద్ర జలశక్తి మంత్రికి స్వయంగా,లేఖల ద్వారా తెలంగాణ రాష్ట్ర అభ్యంతరాలను ఇప్పటికే తెలియజేశామన్నారు.ఆల్మట్టి ఎత్తు పెంచడాన్నీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకారంచం అన్నారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా,మహారాష్ట్రలో బి.జే.పి, ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వాలు ఉన్నా నదీ జలాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు అనిపునరుద్ఘాటించారు.కృష్ణా జలాశయాలలో 70 శాతం వాటా కోసం రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోంది అని తెలిపారు.కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ తో పాటు సుప్రీంకోర్టు లో న్యాయపోరాటం చేస్తున్నాం అన్నారు.కృష్ణా జలశాయలలో తెలంగాణ వాటా సాదించేందుకు గాను ట్రిబ్యునల్ కు మంత్రి హెూదాలో స్వయంగా తానే హాజరు అయ్యాను అని,మంత్రి హెూదాలో ట్రిబ్యునల్ కు హాజరైన మొట్ట మొదటి మంత్రిని తానేనని తెలిపారు. కృష్ణాజలాశయాలలో తెలంగాణా హక్కులను కాపాడే కమిట్మెంట్ తోటే ట్రిబ్యునల్ కు హాజరై నట్లు తెలిపారు.కృష్ణా జలాశయాలలో ఆంధ్రప్రదేశ్ కు 811 టి.యం.సిలు తెలంగాణాకు 299 టి.యం.సి లంటూ ఒప్పుకున్న చరిత్ర బి.ఆర్.ఎస్ పాలకులది అని విమర్శించారు. బి.ఆర్.ఎస్ పాలనలో నీటిపారుదల రంగంపై కోటి 80 వేలు ఖర్చు పెట్టినా సాధించింది ఏమి లేదు అన్నారు. కాళేశ్వరంతో సాగులోకి వచ్చింది నామమాత్రపు ఆయకట్టే నని అన్నారు.పాలమూరు-రంగారెడ్డి,సీతారామ ప్రాజెక్టులతో ఓన గురిన ప్రయోజనం ఏమి లేదు అని తాము వచ్చాక పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు ముందుకు పోతున్నామన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఎస్.ఎల్.బి.సిని పూర్తి చేస్తాం అన్నారు.బి.ఆర్.ఎస్ పాలనలో కల్వకుర్తి, దేవాదుల,నెట్టేంపాడు, కోయిలసాగర్,భీమా,ఎస్.ఎల్.బి.సి లు నిర్లక్ష్యానికి గురయ్యాయి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.డిండి ప్రాజెక్టు కు బి.ఆర్.ఎస్ పాలకులు నీటి కేటాయింపులు చెయ్యలేక పోయారు అని, తాము వచ్చాక డిండి ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేశామని త్వరలో పనులు మొదలు పెడతామని అన్నారు.సూర్యపేట జిల్లాకు దేవాదుల నీరు పారించాలి అన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు.ధాన్యం దిగుబడిలో తెలంగాణా సంచలన రికార్డ్ నమోదు చేసుకుంది అని, తెలంగాణా ఏర్పడ్డాక పదేళ్ల పాటు రాని దిగుబడి ఈ రెండేళ్లలో రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి అయ్యింది అన్నారు.కృష్ణా,గోదావరి జలాశయాల వినియోగంలో ప్రభుత్వం అనుసరించిన విధానాల తోటే ఇంతటి దిగుబడి సాధ్యం అయిందని ఇది తమ పాలనకు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రానున్న శ్రీధర్ కు 80 లక్షల మెట్రిక్ ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ సామల శివారెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, పారా సీతయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన సదస్సు

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో జీవీకే ఎంఆర్ఐ 108 ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడఆర్టీసీ డిపోలో సిపిఆర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది స్పృహ కోల్పోయిన వ్యక్తికి ఏ విధంగా సిపిఆర్ చెయ్యాలి అనేది ఉద్యోగులకు ప్రజలకు అవగాహన కల్పించడం కోసం 108 సిబ్బంది ఈఎంటి వెలిజాల సైదులు పైలట్ పగిళ్ల జానకి రాములు ఆధ్వర్యంలో సిపిఆర్ అవగాహన నేర్పించడం జరిగింది అందులో భాగంగానే 108 డిస్టిక్ మేనేజర్ షేక్ సలీం ఎమర్జెన్సీ ఎగ్జిక్యూటివ్ మధు డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి సహకారంతో వారి ఆధ్వర్యంలో 24/7 ప్రజలు 108ని వినియోగించుకోగలరని చెప్పడం జరిగింది.

# ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేయాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారి ప్రభాకర్‌కి భీమనపల్లి గ్రామానికి చెందిన గ్రామ నాయకులు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు డిప్యూటేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని తెలియడంతో వారి డిప్యూటేషన్ రద్దు చేయాలని విద్యాధికారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో టీచర్లతో ఇప్పటికే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా మళ్లీ ఇద్దరు ఉపాధ్యాయులును రేపటేషన్ పై వేరే పాఠశాల కుపంపిస్తున్నారని తెలిసిందని వారన్నారు. ఉన్న ఉపాధ్యాయులను పాఠశాల నుండి పంపించడం ద్వారా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని వెంటనే వారి డిప్యూటేషన్ రద్దు చేయాలని లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో నాయకులు చిలువేరు శేఖర్ ,కంటే లింగస్వామి ,మాజీ సర్పంచ్ కంటే రాములు, వెంకటేష్ ఉన్నారు.

# తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కందాల శంకర్ రెడ్డి




నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కందాల శంకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన గతంలో విద్యార్థి, యువజన సంఘాలలో పనిచేశారు. గత 35 సంవత్సరాలుగా ప్రజాతంత్ర ఉద్యమంలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్నారు. అనేక కేసులు, నిర్బంధాలను,శత్రువుల దాడులను తట్టుకొని ఉద్యమానికి అంకితమై ప్రజాతంత్ర ఉద్యమ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. 1983లో ఖమ్మం జిల్లా గోకినపల్లిలో జరిగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులలో పాల్గొని దాని స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలో అంకితమై పనిచేస్తున్నారు. అమరవీరులు తొట్ల మల్సూర్, కందాల మల్లారెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం అవుతూ రైతులకు గిట్టుబాటు ధర కోసం, ఐకెపిలో నెలకొన్న సమస్యలపై, అకాల వర్షాలు,వరదలు, వడగళ్ల వానలు, యూరియా కొరత వంటి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా ఉద్యమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలి

## తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి లు అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని యడవల్లి, తాళ్లసింగారం, చైల్పకుంట్ల, వేంకేపల్లి, ఎర్రపహాడ్,దిర్శనపల్లి, అలుగునూరు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోడు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వ మద్దతు ధర సన్నరకం క్వింటాకు 2389, దొడ్డు 2369 రూపాయల మద్దతు ధరను అందిస్తున్నట్లు వారు



తెలిపారు.దీనితో పాటు సన్నరకం ధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ అందిస్తున్నట్లు వారు తెలిపారు.రైతులకు ఉచిత కరెంటు,రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని తీసుకురావడంతోపాటు, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని టార్పలిన్ పట్టాలను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఏపిడి సురేష్, ఏపిఎం వెంకట్రెడ్డి, సిసి సునీత, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బత్తుల నాగమల్లు, జటంగి లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బంటు క్రాంతి, పాండవుల లింగయ్య, పల్స లింగయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసులు అశోక్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాణాల సుదర్శన్ రెడ్డి, సురగంటి చంద్రారెడ్డి, కృష్ణానాయక్, కొల్లు జనార్దన్ రెడ్డి, లింగాల వెంకన్న గౌడ్, అనంతుల నాగలింగం,ఇరుగు శ్రీరాములు, జటంగి గణేష్ యాదవ్,దయాకర్ రెడ్డి,అయోధ్య,లింగారెడ్డి, సైరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఎలిపెద్ది రవి, పిల్లలమర్రి అశోక్,ఆయా శాఖల అధికారులు,రైతులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఇంటి పై నుండి జారిపడి వ్యక్తి మృతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ప్రమాదవశాత్తు ఇంటి పై నుండి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పారిపల్లి కృష్ణారెడ్డి (53 )గ్రామంలో నూతనంగా సొంత ఇంటిని నిర్మించు కుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవలనే రెండో అంతస్తు స్లాబ్ వేశారు. ఉదయం స్లాబుకు నీరు పెడుతుండగా ప్రహరీ గోడ లేకపోవడంతో చూసుకోకుండా వెనుకకు జరగడంతో ఒక్కసారిగా రెండు అంతస్తుల నుండి కిందికి పడిపోయాడు. వెంటనే చుట్టుపక్క వాళ్ళు గమనించి చికిత్స నిమిత్తం హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు. ఒక్కసారిగా కిందపడి పోవడంతో ఒక్కసారిగా తుంటి బొక్కలు పూర్తి విరిగిపోవడంతో పాటు కడుపులోపల అంతర్గత గాయాలు అయ్యాయని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో మృతుడి భార్య జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై భాస్కర్ రెడ్డి మృతదేహానికి పంచనామా నిర్వహించి ,మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు, అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు.

# సిపిఆర్ పై అవగాహన పెంచుకోవాలి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరికి సిపిఆర్ పై అవగాహన పెంచుకోవాలని సి పి ఆర్ ట్రైనింగ్ టిఓటి డాక్టర్ కాటంరాజు అన్నారు. గురువారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ ఆశలు అంగన్వాడి కార్యకర్తలకు సిపిఆర్ పై ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై వ్యక్తి గుండెపోటుకు గురైనప్పుడు సిపిఆర్ ఏ విధంగా చేయాలని అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం సమాజంలో చిన్న వయసులోనే గుండెపోటు గురై ప్రాణాలు కోల్పోతున్నారని గుండెపోటుకు గురైన వ్యక్తుల ప్రాణాలను నిలపాలంటే సిపిఆర్ తోనే తిరిగి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని కార్యాలయం తో పాటు ఇండ్లలో ప్రతి ఒక్కరికి అవగాహన చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి, ఎంఈఓ ప్రభాకర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అనంతారం నారాయణ గూడెం గ్రామాలలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ ధరావత్ లాలూ నాయక్ పిఏసిఎస్ చైర్మన్ నాతాల జానకి రామ్ రెడ్డి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. సన్న వడ్లకు 500 బోనస్ చెల్లిస్తామని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ప్రకటించిన మేరకు దాన్యములో తేమశాతం ఉండేలా రైతులు చూసుకొని తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మామిడి శ్రీనివాస్, సీఈవో సైదులు, పిఏసిఎస్ డైరెక్టర్స్ సంకరమద్ది పుల్లారెడ్డి ,భూక్య శంకర్, బైరెడ్డి రామిరెడ్డి, నకిరేకంటి బజార్, దొంత గాని శ్రీను, ఎగ్గడ్డి పద్మ, మేకల శ్రీనివాస్, లక్కపాక అలివేలు, సైదులు, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, గజ్జల ధర్మారెడ్డి, గజ్జల శ్రీనివాసరెడ్డి, బైరెడ్డి గోవర్ధన్ రెడ్డి, షేక్ మల్సూర్, రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 25న హుజూర్‌నగర్ లో భారీ జాబ్ మేళా

## - భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.



కోదాడ, మేజర్‌న్యూస్ సమాజానికి నిరుద్యోగ సమస్య సవాలుగా మారిందని, అందుకే తమ వంతుగా ఈనెల 25వ తేదీన హుజూర్నగర్ పట్టణంలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు భారీ నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం కోదాడలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, పార్టీ నాయకుల తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాబ్ మేళాకు తెలంగాణ రాష్ట్రం నుండి సుమారు 150 కంపెనీలు వస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు వెయ్యి మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం నిరుద్యోగులు అందర్నీ జాబు మేళాలో పాల్గొనే విధంగా నాయకులు ప్రచార నిర్వహించాలని, అదేవిధంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ జాబు మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేశామని, అందులో నిరుద్యోగ యువత రిజిస్టర్ కావాలని సూచించారు. జాబు మేళాకు వచ్చే నిరుద్యోగ యువతీ యువతులందరూ ఐదు సెట్ల బయోడేటా తో,పాస్ ఫోటోలతో రావాలని సూచించారు. జాబు మేళాకు రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్ వారి సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. తన సుదీర్ఘ రాజకీయంలో ప్రజలకు ఎంతో సేవ చేశానని, అభివృద్ధి చేశానని నిరుద్యోగ యువత ను ఆదుకునేందుకు జాబు మేళాను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మరో ఆరు నెలల తర్వాత కోదాడలోనూ మళ్ళీ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తానన్నారు. నిరుద్యోగ యువతను ఆదుకోవాలని ఆలోచన తనతో పాటు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కలిగిన ఆలోచనని తెలిపారు.

# అధ్యాపకుడిగా సూర్యాపేట జిల్లా కలెక్టర్



కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవర్ అధ్యాపకుడిగా,ఉపాధ్యాయుడిగా మారారు. గురువారం కోదాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు పాఠాలు బోధించి ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజేస్ నంద లాల్ పవర్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంటర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై మోటివేషన్ చేశారు. కే ఆర్ ఆర్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని ఇంటర్ లో మంచి ఫలితాలు సాధిస్తున్నారని,ఈ సంవత్సరం కుడా అలాగే కొనసాగించి మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కష్టపడాలని అన్నారు. జీవితంలో ముఖ్యమైన అంశాలకీ సంబంధించి జీవితంలో స్థిరపడిన పెద్దల సలహాలు తీసుకోని 5 సంవత్సరాల తర్వాత భవిష్యత్తులో ఎలా స్థిరపడితే బాగుంటుందో ఇంటర్లోనే నిర్ణయించుకొని దానికి తగ్గట్టుగా కార్యాచరణ మొదలు పెట్టాలని,అలాగే ప్రతి ఒక్కరికి వేరువేరు లైఫ్ స్టైల్స్ ఉంటాయని దానికి తగట్టుగా ఆప్షన్స్ ఎంచుకోవాలని చెప్పారు. విద్యార్థుల సామర్థ్యంను బట్టి భవిష్యత్ ఉంటుంది కాబట్టి ఎంచుకున్న సబ్జెక్ట్స్ పై నాలేడ్జ్, స్కిల్స్, పర్సనాల్టీ పెంచుకోవటం ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. అనంతరం సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించి సమయపాలన పాటించాలని అన్నారు. టాయిలెట్స్ కావాలని అధ్యాపకులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా త్వరలో పనులు ప్రారంభించాలని డి ఈ రమేష్ ని ఆదేశించారు. అక్కడి నుండి బాలాజీ నగర్ లోని జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రలోని చిన్నారులతో ముచ్చటించారు. వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు మంచిగా పాటలు పాడటంతో కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం కొరకు తయారు చేసిన అన్నం, కూరలను పరిశీలించి మెను ప్రకారం నాణ్యత పాటిస్తూ రుచి కరంగా వంటలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్య నారాయణ, తహసీల్దార్ వాజీద్ అలీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి,అధ్యాపకులు పిచ్చిరెడ్డి, ఎం ఈ ఓ సలీం షరీఫ్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో నల్గొండ జిల్లాకు 2వ స్థానం

(మొదటిపేజీ తరువాయి)

పత్రాన్ని అందజేశారు. నల్గొండ జిల్లాకు ఇందిరమ్మండ్ల పథకం కింద మొత్తం 19625 గృహాలు కేటాయించగా, జిల్లా యంత్రాంగం 17247 గృహాలను మంజూరు చేసింది. ఇప్పటివరకు 13581 గృహాలు గ్రౌండ్ కాగా, వాటిలో 10116 గృహాలు వివిధ దశలలో ఉన్నాయి వీటిలో కొన్ని గృహాలు పూర్తయ్యాయి. ఒక్కసెప్టెంబర్ మాసంలోనే జిల్లాలో 5919 గృహాలు గ్రౌండ్ అయ్యాయి. అంతేకాక, సెప్టెంబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు 80 కోట్ల రూపాయల చెల్లింపులను చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల పై రాష్ట్ర వ్యాప్త సమీక్ష సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ అంశాలను పరిశీలించగా, నల్గొండ జిల్లా గ్రామీణ, పట్టణ ప్రాంత సర్వే ,ఇందిరమ్మ ఇండ్ల ఫిజికల్, ఫైనాన్షియల్ పురోగతి,ఎల్ 1,ఎల్2,ఎల్3 దరఖాస్తుల పరిశీలన, మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తదితర అన్ని రంగాలతో పాటు, చెల్లింపులలో కూడా నల్గొండ జిల్లా 2 వ స్థానంలో నిలిచింది. కాగా మొదటి స్థానంలో నారాయణపేట జిల్లా ఉంది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నల్గొండ జిల్లా రెండో స్థానంలో నిలిచినందుకు గాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తన క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు జిల్లా యంత్రాంగానికి, గృహ నిర్మాణ శాఖ పిడికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్వో వాటర్ ప్లాంట్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్





నేరడుగొమ్ము (మేజర్ న్యూస్):-నేరడుగొమ్ము మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో సంజీవని ట్రస్ట్ కొండమల్లేపల్లి వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలన్న లక్ష్యంతోనే మోడల్ స్కూల్ లో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ గురుకుల పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన శ్రీను నాయక్ ని శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కి కట్టుబడి ఉన్నామని,పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సురక్షిత మంచినీటి ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేసిన సంజీవని ట్రస్ట్ కు ధన్యవాదములు తెలిపారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కొర్ర శిరీష మాట్లాడుతూ ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే బాలునాయక్ కి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ కి,ప్లాంట్ ఏర్పాటు చేసిన సంజీవని ట్రస్ట్ కి,ఈ ప్రోగ్రాం కి వచ్చిన నాయకులకి,అధికారులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్ తో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కొర్ర శిరీష,అధికారులు తహసీల్దార్ ఉమాదేవి, ఎంపిడిఓ నీలిమ,ఎంఈఓ బ్రహ్మ చారి,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ జడ్పీటీసీ బాలునాయక్, మాజీ ఎంపీపీ లు బిక్కు నాయక్,గోవిందు,మాజీ ఎంపీటీసీలు యుగేందర్ రెడ్డి,గిరి యాదయ్య,గడ్డం వెంకటయ్య,సర్పంచ్ లు పాపానాయక్,గణేష్ నాయక్,లక్ష్మణ్ నాయక్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పులికంటి అరుణ సుధాకర్,సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి,రమేష్ నాయక్,శంకరయ్య, శ్రీను, సాయన్న,వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోషణ మాస ఉత్సవాలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : పోషణ అభియాన్ కార్యక్రమం లో భాగంగా పోషణ మాసం సెలబ్రేషన్స్ ఐసిడిఎస్ చింతపల్లి ప్రాజెక్టు సిడిపిఓ . సక్కుబాయి ఆధ్వర్యంలో చింతపల్లి మండలం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. పోషణ మా ద్వారా ప్రజాందరికి పోషణ యొక్క ప్రాముఖ్యత అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, ఆకు కూరలు, కూరగాయలు ప్రాముఖ్యత తెలియచేశారు. 1000 రోజుల ప్రాముఖ్యత, రక్తహీనత, ఒబెసిటీ గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. సుజాత , మెడికల్ ఆఫీసర్. శ్రీదేవి, సూపర్వైజర్లు , పార్వతి, సుగుణ, అంజమ్మ, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# బంద్‌ను విజయవంతం చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల18న నిర్వహించ నున్న రాష్ట్ర బందును విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు కోరారు. బుధవారం రాత్రి వైజే ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తాము జనాభాలో ఎంతో అంతే వాటా కావాలని కోరారు. వాటా కోసం చట్టబద్ధత వచ్చే వరకు బీసీ జేఏసీ జెండా కింద రాజకీయాలకతీతంగా వివిధ పార్టీల లోని బీసీ నాయకులు, బీసీ సంఘాలు, కుల యువ, విద్యార్థి సంఘాలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు పోచం సోమయ్య, సూధగాని యాదగిరి, అవిశెట్టి అవిలిమల్లు, జంగ శ్రీనివాస్, కలిమెళ్ళ నర్సయ్య, కూరపాటి రాములు, ఎడ్ల నరేష్, డాక్టర్ రఘు వర్ధన్ రావు, మోత్కూరి బ్రహ్మచారి, సజ్జనం మనోహర్, కొక్కుల సత్యనారాయణ, తీగల శ్రీధర్ గౌడ్, పానుగంటి విష్ణుమూర్తి, వారాల యాదగిరి, ముత్తినేని తిరుమలేష్, గొలుసుల కొండయ్య, వేముల నర్సయ్య, గంజి రాములు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### –ఐఎన్‌టియుసి రాష్ట్ర సంఘటన కార్యదర్శి బోయ రామచందర్



చౌటుప్పల్, మేజర్ న్యూస్‌: స్థానిక పరిశ్రమలల్లో స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర సంఘటన కార్యదర్శి బోయ రామచందర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రాజీవ్ స్మారక భవనంలో ఐఎన్‌టియుసి అనుబంధ సంఘ ముఖ్య నాయకులు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### – కాంగెస్ మండల నాయకులు అర్ధ వెంకట్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్ న్యూస్‌: మండల పరిధిలోని ఎనగండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీలు నాయక్ తండ్రి కరంటోత్ బిచ్చ నాయక్ బుధవారం మరణించారు. ఈ నెపథ్యంలో ఆయన పార్థివ దేహనికి కాంగెస్ పార్టీ మండల నాయకులు అర్ధ వెంకట్ రెడ్డి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరమర్శించి 5వేల రూ॥లు ఆర్థిక సహాయం అందించారు.

ఆయనతో పాటు మార్కెట్ కమిటి డైరెక్టర్ కరంటోత్ శంకర్ నాయక్, గ్రామ అధ్యక్షులు రాజు నాయక్, మాజీ ఉప సర్పంచ్ లచ్చు నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, కమార్ నాయక్ నర్సింహ తదితరులు పాల్గోన్నారు.

# దేశంలోనే సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది

### కార్యకర్తల అభిప్రాయం మేరకే డిసిసి అధ్యక్షుడి ఎంపిక



కోదాడ, మేజర్‌న్యూస్ : దేశంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షుడు ఎంపిక కోసం సంగతన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కోదాడలో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో ఏఐసీసీ పరిశీలకుడు శరత్ రౌత్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. సూర్యాపేట కాంగ్రెస్ కు కంచుకోట అని,లోకసభ ఎన్నికలలో భారీ మెజార్టీతో సంచలనాలను నమోదు చేసుకుంది అన్నారు.హుజూర్నగర్ నియోజకవర్గంలో లక్ష,కోదాడలో 97 వేలు,సూర్యాపేట,తుంగతుర్తి లలో 70 వేల మెజార్టీ సాధించాం అని, భవిష్యత్ లోనూ అద్భుతమైన విజయాలు సాధించాలి అన్నారు. సాధించిన విజయాలలో కార్యకర్తల కృషి మరువలేనిది అన్నారు.ఏ.ఐ.సి.సి పరిశీలకుడు సారత్ రౌత్ మట్లాడుతూ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా ఈ తరహా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ శ్రేణుల అభీష్టానికి అనుగుణంగా నియమకాలు ఉంటాయని అందుకే అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. అనంతరం పరిశీల కుడిగా వచ్చిన శరత్ రౌతు ప్రత్యేకంగా నాయకులు, ముఖ్య కార్యకర్తల నుండి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, పిసిసి డెలికేట్ మెంబర్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, శివారెడ్డి, పారా సీతయ్య కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పోషణం పై అవగాహన కల్పించిన అధికారులు




ఆలేరు, మేజర్‌న్యూస్ : పోషణామాసం సందర్భంగా ఆలేరు మూడవ అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ రేఖల స్వరాజ్యం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ స్వరాజ్యం మాట్లాడుతూ జంక్ ఫుడ్ వల్ల కలిగే హానులు,గర్భిణీలు, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాల్సిన ప్రాముఖ్యత, “1000 రోజుల” పోషణ ప్రాధాన్యత,అలాగే ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు అనుబంధ ఆహారం ఇవ్వాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమారాణి,జ్యోతి,అంగన్వాడీ టీచర్లు పద్మ, పుష్పలత,అనురాధ,సావిత్రి,శారద,సరిత,నవీనా,ఝాన్సీ రాణి,ఫాతిమా, తల్లులు, గర్భిణీ నంద మమత,మద్దెల శిరీష,మాయా,రజిత పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం యాదగిరిగిట్ట మండలం రామాజీపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లు ఏఏదశలో ఉన్నాయని పంచాయతీ కార్యదర్శి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో స్లాబ్ దశ వరకు పూర్తి అయినా ఇంటిని పరిశీలించారు . ఇప్పటి వరకు రెండు బిల్లులు మీ అకౌంట్ లలో పడ్డాయా అని అడిగారు . స్లాబ్ వేసిన తరవాత ఫోటో తీసారా అని అడిగారు. మిగిలిన బిల్లులు కూడా వెంటనే వస్తాయని . మిగిలిన పనులు పూర్తి చేసి త్వరలో గృహప్రవేశం చేసుకోవాలని సూచించారు. తదనంతరం యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.. గ్రామంలో మొత్తం ఎన్ని నిర్మాణంలో ఉన్నాయని. నిర్మాణంలో ఉన్న అన్ని ఇండ్లకు ఇప్పటి వరకు పనులు అయినంత వరకు బిల్లులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న కొమ్మగాని లక్ష్మీ ఇంటిని పరిశీలించారు. లక్ష్మి ని ఇప్పటివరకు అన్ని బిల్లులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. మేస్త్రీ కి ఎంత డబ్బులు ఇచ్చారని ఆరా తీశారు . ఇటుక ఎక్కడ నుండి కొనుగోలు చేశారని, ఎంత రేటు కి కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. లక్ష్మి కుమారుడు రవి పుట్టుక తో దివ్యాంగుడు ఇంట్లో ఇద్దరమే ఉంటాం రోజు గడవటం కష్టం గా ఉందని చిన్న డబ్బా కొట్టు ఉందని చెప్పడంతో వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులు తో మాట్లాడి వీరికి కిరాణా కొట్టు పెట్టుకోవడానికి లోన్ ఇప్పించమని ఆదేశించారు. అలాగే రవి కి కూడా బాటరీ ట్రై బండి ఇప్పిస్తా అని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వాలీబాల్ జట్టుకి ఎంపిక కావడం హర్షణీయం

### వెల్మకన్నె జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బుగ్గ రాములు

మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా స్థాయి వాలీబాల్ జట్టుకి ఎంపిక కావడం హర్షణీయం అని వెల్మకన్నె జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బుగ్గ రాములు అన్నారు. ఇటీవల నల్గొండ జిల్లా మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన నల్గొండ జిల్లా స్థాయి అండర్ 14 వాలీబాల్ విభాగంలో మునుగోడు నియోజకవర్గస్థాయి జట్టు నుండి ఘట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి దోటి బన్నీ విద్యార్థి పాల్గొని అద్భుత ఆట తీరు కనబరిచి నలగొండ జిల్లా స్థాయి జట్టుకు ఎన్నికైనారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్. లింగయ్య , ఏ.దేవదాసు , డి వి చారి , బి.మల్లయ్య , జబూన్నిసా బేగం ,బి. మల్లేష్ ,యు.సుమా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పరమేశం, పాల్గొని క్రీడాకారునికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# బుగ్గ జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించాలి

## డాక్టర్ కంచుకట్ల సుభాష్





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని అజిలాపురం గ్రామంలో ఉన్న బుగ్గ జలపాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా గుర్తించాలని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కంచుకట్ల సుభాష్ అన్నారు. వారు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ జిల్లా అంటేనే ఫ్లోరైడ్ ప్రాంతం. అందులో మర్రిగూడ మండలం ఫ్లోరైడ్ భూతానికి కేంద్ర నాడీ వ్యవస్థ లాగా ఒకప్పుడు మారిందన్నారు. ఇంతటి వెనకబడ్డ ప్రాంతం ఫ్లోరైడ్ ఏరియాలో అందమైన బుగ్గ జలపాతం ఉండడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ ప్రాంత ఫ్లోరైడ్ నీరు అంటేనే భయపడే స్థాయి నుండి  బుగ్గ జల ధారలను చూడాలని నలుమూలల నుండి పర్యాటకుల తాకిడి ఎక్కువైందని ఆయన చెప్పారు. దట్టమైన రాచకొండ గుట్టల నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో సహజ సిద్ధంగా ఉన్న బుగ్గ జలపాతం ఆ కొండ ప్రాంతాలకే మణిహారంగా మారిందని సుభాష్ తెలిపారు. ఏండ్ల చరిత్ర కలిగిన అక్కడే కొలువై ఉన్న బుగ్గ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని వారు పేర్కొన్నారు. ఆలయం చుట్టూ పచ్చదనం ప్రబలేలా ఉంటుందని మొక్కులు తీర్చే దైవంగా నరసింహ స్వామిని భక్తులు విశ్వసిస్తారని కంచుకట్ల తెలిపారు. ప్రస్తుతం అంతరించి పోతున్న మొగలి చెట్టు ఆలయ ప్రాంగణంలో జీవం పోసుకొని పొదలాగా ఎదిగిందన్నారు. దైవ అనుగ్రహంతో బోరు నుండి నిరంతరం జల ద్వార ప్రవహిస్తుందని వారు తెలిపారు. రాచకొండ అంటేనే దట్టమైన అడవులకు ప్రతీక.  ఆ గుట్టల నడుమ ప్రకృతి అందం ఆగిపోకూడదని దీనిని కచ్చితంగా ప్రమోట్ చేయాలని సుభాష్ తెలిపారు. ఒకప్పుడు ఫ్లోరైడ్ భూతానికి బలైన ఈ ప్రాంత వాసుల వీడియోలు చిత్రీకరించారని ప్రస్తుతం ఈ ప్రాంతంలో సినిమా షూటింగులు నిర్వహించే స్పాట్ లాగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుగ్గ జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించి మరింత అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# డిసిసి అధ్యక్ష పదవికి అభిప్రాయ సేకరణ

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : సంగతన్ సృజన అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులు  బిస్వరంజన్ మోహంటి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ కి విచ్చేసారు..  ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్  పాల్గొని డీసీసీ అధ్యక్ష పదవికి నూతన అధ్యక్షుని ఎన్నికకై నాయకుల అభిప్రాయ సేకరణ చేయడం జరిగింది.. అనంతరం డీసీసీ అధ్యక్ష పదవి పోటీదారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఏ ఆర్ సి  గార్డెన్స్ నందు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయులు మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ  సంతాపసభలి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు... ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికోసం గంధం రామకృష్ణ  చేసిన కృషిని గురించి మాట్లాడారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ శాఖ, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్,  మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈనెల 18న జరిగే బీసీ బందును జయప్రదం చేయాలి

## సిపిఐ బంటు వెంకటేశ్వర్లు




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మిర్యాలగూడ సిపిఐ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏ రామలింగం అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్పించాలని  బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు వ్యతిరేకంగా ఉన్న కేంద్ర ప్రభుత్వం బిజెపిని గద్దదింపాలని వారన్నారు. బీసీ రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్పించాలని బీసీలకు 42% రిజర్వేషన్ల హక్కును కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన బీసీ బందును జయప్రదం చేయాలని వారన్నారు ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం పునరా ఆలోచన చేసి 65 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో ముందుకు రావాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని వారన్నారు ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య,గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, గోగుల యాదగిరి, మహిళా సమైక్య నాయకురాలు నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.శాంత,మధ్యాహ్న భోజనం జిల్లా నాయకురాలు. బంటు రాజేశ్వరి, మహిళా సమైక్య టౌన్ కార్యదర్శి ఎస్కే షమీం, జి.రమేష్,భాస్కర్ల, పరమేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద పదవులు అధిష్టించే సత్తా ఉన్న నాయకుడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## – ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతి

మునుగోడు, మేజర్‌న్యూస్ : పెద్ద పదవులు అధిష్టించే సత్తా ఉన్న నాయకుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతి అన్నారు.సంఘటన సృజన్ అభియాన్ లో భాగంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక కొరకు గురువారం మునుగోడు నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల అభిప్రాయం తీసుకోవడానికి పిసిసి పరిశీలకులతో వచ్చారు.ఈ సందర్భంగా మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో  ముఖ్య కార్యకర్తలు నాయకులతో  డిసిసి అధ్యక్షుని ఎంపికకు సంబంధించి అభిప్రాయాన్ని తీసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి రెండు తెలుగు రాష్ట్రాలలో పేరున్న నాయకుడని, ఆయన స్థాయికి మంత్రి పదవి చిన్నదనీ స్పష్టం చేశారు.ఖచ్చితంగా ఆయన ఆవేదనను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని, ఆయన ఓపికకు తగ్గ ప్రతిఫలం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఓసి ఎవరిని ఎంపిక చేసిన మద్దతిస్తామని స్పష్టం చేశారు. అదేవిదంగా అధిష్టానం నాకు ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకోవాలని ఏకవాఖ్య తీర్మానం చేశారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో క్రేజీ ఫాలోయింగ్ ఉన్న లీడర్ రాజగోపాల్ రెడ్డి అన్నారు.నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు కోరికను రాహుల్ గాంధీ దృష్టికి  తీసుకెళ్తాం అని తెలిపారు. ఈ సమావేశంలో పిసిసి పరిశీలకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ వ్యాప్త ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# సానబండకు రోడ్డు వేయించాలని ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు ఫ్లెక్సీతో వినతి




మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గ కేంద్రం మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవాస గ్రామం సానబండకీ వెళ్లాలంటే సరైన రోడ్డు లేక అక్కడి ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చినుకులకే రోడ్డు అంతా గుంతలుగా మారి వాహనదారులు ఎన్నోసార్లు కింద పడడం జరిగింది  అని ఆరోపిస్తున్నారు.దీనిపై ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ప్రయోజనం లేక,రోడ్డు వేయకపోవడంతో గ్రామ  ప్రజలు గురువారం ఎమ్మెల్యే ఫోటోతో కూడిన ఫ్లెక్సీని రోడ్ మధ్యలో పెట్టి  మాకు రోడ్డు కావాలి అంటూ  వినూత్న ప్రచారం చేయడంతో సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది. దీనిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏ విధంగా స్పందిస్తారనేది చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణ రాష్ట్ర బంద్‌కు మద్దతుగా

# నేడు వివిధ రాజకీయ పార్టీల విస్తృత స్థాయి సమావేశం



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ కు మద్దతుగామండలంలోని వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు ,ప్రదాన కార్యదర్శులు, సంఘాలు, బిసి కుల సంఘాలు మరియు బీసీ ఉద్యోగ సంఘాల తో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశం చండూర్ రోడ్ లోని మణి గార్డెన్ లో ఉదయం 11.00 గంటలకు కలదని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి సకాలంలో హాజరు కావాలని, ఈ నెల 18న జరిగే బందును విజయవంతం చేయడానికి సలహాలు సూచనలు ఇచ్చి బందులో పాల్గొనవాల్సిందిగా కోరారు.

# ఐకెఎఫ్ హెూం ఫైనాన్స్ జూలూం...!

**- రుణగ్రస్తులపై రికవరీ ఏజెంట్ల దౌర్జన్యం - టార్చర్ తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య ప్రయత్నం**



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మార్కెట్లో పుట్టగొడుగుల ఫైనాన్స్ కంపెనీలు పుట్టుకొస్తున్నాయి. గ్రామస్థాయి నుండి పట్టణాల వరకు మీరు హెూమ్ లోన్ తీసుకోండి మీ అవసరానికి అనుగుణంగా త్వరగా డిస్పరిమెంట్ చేపిస్తాము. జీరో ప్రాసెసింగ్ ఫ్రీ వంటి మాటలు సేల్స్ ఎగ్జిక్యూటివ్ చేత చెప్పించి లోన్ కట్టబెడుతున్నారు. ఇక్కడ వరకు కథ బాగానే ఉన్నా ఒక్కసారి లోన్ తీసుకున్న తర్వాత అసలు విశ్వరూపం చూపిస్తున్నారు ఫైనాన్స్ కంపెనీలు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన తుప్పరి జగన్ ఐకెఎఫ్ హెూమ్ ఫైనాన్స్ ద్వారా తన ఇంటిపై హెూమ్ లోన్ తీసుకున్నారు. సంవత్సరం వరకు క్రమం తప్పకుండా నెల నెల డబ్బులు చెల్లించేవాడు. రెండు వాయిదాలు ఇబ్బంది కలగడంతో కొంచెం టైం కావాలని కోరగా ఆ ఫైనాన్స్ కంపెనీకి చెందిన ఏజెంట్లు కడతావా ఇల్లు జప్తు చేసుకోవాలంటూ బెదిరింపులు మొదలుపెట్టారని తుప్పరి జగన్ వాపోయారు. వృత్తిరీత్యా ఆటోడ్రైవర్ అయినా జగన్ కుటుంబంతో సహా హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. మర్రిగూడలోలోన్ తీసుకున్న ఇంటికి నోటీసు బోర్డులు సైతం అతికించడంతో రుణగ్రస్తుడు భయభ్రాంతులకు గురైపోయాడు. దానికి సంబంధించిన రికవరీ ఏజెంట్లు తరచూ ఇంటికి రావడంతో మానసిక వేదనకు గురైన జగన్ ఆ ఫైనాన్స్ కంపెనీకి సంబంధించిన వ్యక్తులతో మాట్లాడడానికి ప్రయత్నించిన పట్టించుకోకుండా ఇల్లు జప్తు చేస్తామని బెదిరించినట్లు జగన్ తెలిపారు. రికవరీ ఏజెంట్‌ల టార్చర్ ఎక్కువ కావడంతో ఒక రకంగా అవమానానికి గురై హైదరాబాదులో ఆత్మహత్య ప్రయత్నం చేయగా పెట్రోలింగ్ పోలీసులు అతన్ని సమయానికి రక్షించారు. విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు లబోదిబోమంటున్నారు. రుణం తీసుకోకముందు ఒక విధంగా తీసుకున్న తర్వాత రుణగ్రస్తులను ఫైనాన్స్ కంపెనీలు పట్టిపీడించడం సరైన చర్య కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కలెక్టర్ మార్క్..

## ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్న జిల్లా బాస్

## అన్ని ప్రభుత్వ శాఖలను గాడినపెడుతున్న కలెక్టర్

## వణికిపోతున్న ప్రభుత్వ ఉద్యోగులు

## విధులకు గైర్హాజరైన మునగాల డిప్యూటి తహసిల్దార్, ఎంపీవో, జూనియర్, రికార్డు అసిస్టెంట్‌ల సస్పెండ్

## సమయపాలన పాటించడంలో నిర్లక్ష్యంగా ఉన్నవారిని ఉపేక్షించేది లేదు : జిల్లా కలెక్టర్





సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారి నుంచి అటెండర్ స్థాయి వరకు వారి వారి విధుల్లో నిర్లక్ష్యం లేకుండా.. సమయపాలన పాటిస్తూ ప్రజలకు జవాబుదారిగా ఉంటూ సేవలందించాలని జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్‌చెబుతున్న మాటలు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ముఖ్యంగా విద్య, వైద్యం పై ఎక్కువగా దష్టి సారించిన ఆయన ఈ వ్యవస్థలను ఓ గాడినపడేలా చేస్తున్నారు. గత ఆరు నెలల క్రితం కేవలం విద్యావ్యవస్థపై దష్టిసారించి విద్యావ్యవస్థను ప్రక్షాళన చేశారన్న ప్రశంసల జల్లు లేకపోలేదు. అంతేకాదు.. ఓ వైపు కలెక్టర్ కార్యాలయంలో ఉండే బిజిబిజీ పనులను చక్కబెడుతూనే మరోవైపు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలకు రావాల్సిన అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారో లేదో కూడా చూస్తున్నారు. దీంతో జిల్లాపై కలెక్టర్ మార్క్ కనబడుతుందనడంలో అతిశయోక్తి లేదు.

***మునగాల తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిఖతనిఖీ..***

మునగాల మండల తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. ముందుగా కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది వచ్చారో లేదోనని రిజిష్టర్లు తనిఖీ చేశారు. రిజిస్టర్‌లో డిప్యూటీ తహసిల్దార్, ఎంపీవో, జూనియర్, రికార్డు అసిస్టెంట్లు సమయానికి రాలేదు. సమయపాలన పాటించడంలో నిర్లక్ష్యంగా ఉన్న వీరిని వెంటనే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించిన కలెక్టర్ తహసిల్దార్ సరితను వివరణ కోరారు.

***వైద్య, విద్యాశాఖల ప్రక్షాళనపై దష్టి..***

జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్‌పవార్ ముందుగా జిల్లాలో భ్రష్టుపట్టిపోయిన వైద్య, విద్యాశాఖలపై దష్టిసారించారు. ఆయన ముందు నుంచి అనుకున్నట్లుగానే వైద్యంపై దష్టిసారించారు. జిల్లాలోని ప్రభుత్వ జనరల్, ఏరియాస్పత్రులు, పీహెచ్‌సీల్లో వారంలో ఏదో ఓ ఆస్పత్రిని ఎంచుకుని వాటిల్లో ఎక్కువగా తనిఖీలు చేపట్టి రోగులకు నాణ్యమైన వైద్యసేవలందేలా చేశారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలపై ఇదే తరహాలో దష్టిసారించి ఆకస్మిఖ తనిఖీలు చేపట్టి జిల్లాలోని పలు పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేసి వైద్యశాఖను ప్రక్షాళన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు విద్యనందించేలా చర్యలు చేపట్టారు.

***సహించేది లేదు : కలెక్టర్***

జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు సమయపాలన పాటించాలి. సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తానంటే సహించేది లేదు. ఇటీవల కాలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. ఇది మంచి పద్దతి కాదు. ముఖ్యంగా వైద్య, రెవిన్యూ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ తీరును మార్చుకోకపోతే సస్పెండ్ చేయడమే కాకుండా సర్వీస్ నుంచి రిమూవ్ కూడా చేసేందుకు వెనుకాడేది లేదు.

# ప్రాణాలు నిలిపేందుకు సీపీఆర్ ఎంతో అవసరం

## జిల్లా కలెక్టర్

సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్16,మేజర్‌న్యూస్ : గుండె పనిచేయకుండా ఆగిపోయిన వ్యక్తులకు వైద్య సహాయం అందే వరకు ప్రాణాలు నిలిపేందుకు సీపీఆర్ ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టరేట్ సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గుండె పనిచేయకుండా ఆగిపోయి శ్వాస తీసుకోకుండా స్పృహ కోల్పోయిన వ్యక్తులకు మాత్రమే సీపీఆర్ విధానం ఉపయోగపడుతుందని గుండె పోటుకు ఈ విధానం ఉపయోగించరాదని తెలిపారు. సీపీఆర్ చేసే సమయంలో వ్యక్తులను బట్టి ఛాతిపై ఒత్తిడి పెంచాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, వైద్య ఆరోగ్య సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి



హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ : మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ కోరారు. గురువారం పట్టణంలోని ఫెరల్ ఇన్ఫినిటి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఈ నెల 25 న నిర్వహించే జాబ్‌మేళా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ నందలాల్‌పవార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య లేకుండా అప్రోచ్ రోడ్లను నిర్మించాలని అధికారులకు సూచించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ ( డిఈఈటి) సింగిరేణి వారి సహకారంతో 150 కంపెనీలతో మెగాజాబ్ మేళాను ఈ నెల 25న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహి స్తారని, క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పదవతరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లోమా, ఐటిఐ, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ లాంటి ప్రొఫెషనల్ కోర్సు పూర్తి చేసిన వారు, చివరి సంవత్సరం చదువుతున్న వారు కూడా అర్హులు కాబట్టి పెద్ద సంఖ్యలో యువత పాల్గొని ఉద్యోగాలు సాధించాలని ప్రతి ఒక్కరు జాబ్‌మేళాకు వచ్చేటప్పుడు జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని కోరారు.అంతక ముందు ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో జాబ్‌మేళా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి జాబ్‌మేళాకు హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏటిసిలో విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రామస్వామిగుట్ట వద్ద నిర్మాణంలో ఉన్న సింగిల్‌బెడ్ రూం ఇండ్లు పరిశీలించి ఇంటి నిర్మాణ పనులను, మౌలిక వసతులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, హౌసింగ్ పిడి సిద్ధార్థ, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డిఈ జంగయ్య,వర్క్ ఇన్స్‌పెక్టర్ అబ్దుల్లా పాల్గొన్నారు.

# లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

## - ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంక టయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి

చౌటుప్పల్, మేజర్ న్యూస్: స్థానిక తహశిల్దార్ కార్యలయంలో మీరాబాయి అధ్యక్షతన మండల, పట్టణ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ 29 మంది లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేసింది.మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గొపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంక టయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి కలిసి పాల్గోని చెక్కులు లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్లు బోయ వెంకట్ గౌస్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహ, బత్తుల విప్లవ్, బాల కృష్ణ, యేసు, మల్లేష్, అంబేద్కర్ ఆర్ ఐలు సుధాకర్ రావు, రాం రెడ్డి తదితరులు పాల్గోన్నారు.